సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 16 । జూలై । 2023

వావ్.. వైజాగ్

విశాఖ అంటే ప్రతి పర్యాటక హృదయం మనసు పారేసుకుంటుంది. ఉవ్వెత్తున ఎగిసి పడే కెరటాలతో పోటీపడుతూ సాగరతీరంలో సాగించే ప్రయాణం అద్భుత అనుభూతులందిస్తుంది. సహజ అందాలకు నెలవైన విశాఖ సాగర తీరం.. ఇప్పుడు సరికొత్త సొబగులు అద్దుకుంటోంది. పర్యావరణహితంగా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లకు పర్యాటకులు వావ్ అంటున్నారు. ఇటీవల అభివృద్ధి చేసిన వైఎస్సార్ వ్యూపాయింట్, సాగర్‌నగర్ బీచ్ కొత్త అనుభూతులు పంచుతున్నాయి. తాజాగా రుషికొండ, సాగర్‌నగర్, ఎంవీపీ వద్ద చేసిన ఏర్పాట్లు మరింత కనువిందు చేస్తున్నాయి. సాగర్‌నగర్ బీచ్ వద్ద 50 వేల ప్లాస్టిక్ మూతలతో 'కీప్ అవర్ సీ – ప్లాస్టిక్ ఫ్రీ' నినాదంతో తీర్చిదిద్దిన ఆకృతి ఆలోచింపజేస్తోంది. రాళ్ల పిక్కలతో రుషికొండ వద్ద చేసిన ఆకృతి రాత్రి వేళ మెరిసిపోతోంది. ఎంవీపీకాలనీలో గోడను మొక్కల కుండీలతో వినూత్నంగా అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. - దొండపర్తి





ఎంవీపీకాలనీలో ఏర్పాటు చేసిన ప్లాంట్స్ వాల్ డెకరేషన్

ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం





సాగర్ నగర్ బీచ్



సాగర్‌నగర్ వద్ద ప్లాస్టిక్ మూతలతో తీర్చిదిద్దిన ఆకృతి

న్యూస్‌రీల్

త్వరలో ఏయూ స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్



రక్షణ సిబ్బందితో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్‌లో డిప్లమో ఇన్ సేఫ్టీ-డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రీ రిలీజ్ కోర్సును శనివారం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. త్వరలోనే ఏయూలో స్కూల్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కోర్సులో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 30 మంది ఉద్యోగులు చేరారు. సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకుడు ఆచార్య కె.నిరంజన్, అడ్జంక్ట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, వర్సిటీ ఇంజినీర్ ఆర్. శంకర రావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డయల్ యువర్ సీపీకి 16 ఫిర్యాదులు

దొండపర్తి: డయల్ యువర్ సీపీ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే చట్టపరంగా పరిష్కరించాలని డీసీపీ-1 విద్యాసాగర్‌నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం. త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు డీసీపీ-1 శనివారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 మంది కాలర్స్ ఫోన్ చేసి డీసీపీకి తమ సమస్యలు, ఫిర్యాదులు విన్నవించుకున్నారు. డీసీపీ ప్రతి కాలర్ సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఆ ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విభిన్న ప్రతిభావంతుల ఐటీఐలో ప్రవేశాలు

ఏయూక్యాంపస్/మధురవాడ: విభిన్న ప్రతిభావంతుల కోసం బక్కన్నపాలెంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఐటీఐ కళాశాలలో పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి ఓ ప్రకటన విడుదల చేశారు. కార్పెంటరీ, షీట్ మెటల్, వెల్డింగ్, పెయింటింగ్ కోర్సుల్లో 84 మంది బాలురుకు ప్రవేశాలు కల్పించడంతో పాటు ఉచిత వసతి కల్పిస్తామన్నారు. 10 పాస్ లేదా ఫెయిల్ అయిన దివ్యాంగులు అర్హులని తెలిపారు. ప్రస్తుతం రెండో దశ ప్రవేశాలు కల్పిస్తున్నామని, ఆసక్తి గల వారు ఈ నెల 31వ తేదీలోగా పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ భాస్కర్‌ను 73964 24319, 93906 44039లో సంప్రదించాలని సూచించారు.

అన్ని స్థానాల్లో గెలవాల్సిందే..

- 19న జీవీఎంసీ స్థాయీ సంఘం ఎన్నికలు
- కార్పొరేటర్లకు మాక్ పోలింగ్ నిర్వహించాలి
- వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి దిశానిర్దేశం



బరిలో నిలిచిన అభ్యర్థులతో వైవీ సుబ్బారెడ్డి, పార్టీ నేతలు

డాబాగార్డెన్స్: 'జీవీఎంసీ స్థాయీ సంఘం ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అన్ని స్థానాల్లో గెలవాలి. పోలింగ్‌లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా.. మాక్ పోలింగ్ నిర్వహించి కార్పొరేటర్లకు అవగాహన కల్పించాలి' అని పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మేయర్, డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్‌లీడర్, సీనియర్ కార్పొరేటర్లకు సూచించారు. నగరంలోని ఓ హోటల్‌లో జీవీఎంసీ స్థాయీ సంఘ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, మేయర్, డిప్యూటీ మేయర్లతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 19న జరిగే పోలింగ్‌లో పార్టీ నుంచి బరిలో ఉన్న 10 మంది కార్పొరేటర్లను స్థాయీ సంఘ సభ్యులుగా ఎన్నుకోవాలని ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, పార్టీ సమన్వయకర్తలు కె.కె.రాజు, అక్కరమాని విజయనిర్మల, డిప్యూటీ మేయర్ కె. సతీష్, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, అభ్యర్థులు అక్కరమాని పద్మ, గుడ్ల విజయసాయి, ఉరుకూటి నారాయణరావు, కోడిగుడ్ల పూర్ణిమ, కంటిపాము కామేశ్వరి, చల్లా రజని, బల్లా లక్ష్మణరావు, భూపతిరాజు సుజాత, బట్టు సూర్యకుమారి, పీలా లక్ష్మీ సౌజన్య, సీనియర్ నాయకుడు సీతంరాజు సుధాకర్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థపై దేశవ్యాప్తంగా ప్రశంసలు

రాష్ట్రంలోని వలంటీర్ వ్యవస్థను యావత్ దేశం మొత్తం ప్రశంసిస్తోందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ప్రధానమంత్రి మోదీ కూడా కొనియాడారని చెప్పారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వలంటీర్లు పని చేస్తున్నారని, జన్మభూమి కమిటీల్లా వలంటీర్ వ్యవస్థ దోపిడీలకు పాల్పడడం లేదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని, వలంటీర్ వ్యవస్థపై వైఎస్సార్ సీపీ బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. వలంటీర్ల వ్యవస్థపై అవగాహన లేకుండా పవన్ కల్యాణ్, చంద్రబాబు మాట్లాడుతున్నారని.. చంద్రబాబు స్క్రిప్ట్ మేరకే పవన్ వలంటీర్లు, సీఎంపై విమర్శలు చేస్తున్నారని వై.వి. సుబ్బారెడ్డి ఆరోపించారు.

స్థాయీ సంఘ ఎన్నికల బరిలో 20 మంది

డాబాగార్డెన్స్: జీవీఎంసీ స్థాయీ సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు నిలిచారని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ గడువు కాగా.. ఎవరూ తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోలేదని పేర్కొన్నారు. నామినేషన్ వేసిన అక్కరమాని పద్మ, ఉరుకూటి నారాయణరావు, కోడిగుడ్ల పూర్ణిమ, కంటిపాము కామేశ్వరి, గుడ్ల విజయసాయి, చల్లా రజని, పీలా లక్ష్మీసౌజన్య, బట్టు సూర్యకుమారి, బల్ల లక్ష్మణరావు, భూపతిరాజు సుజాత, గోడి విజయలక్ష్మి, నొల్లి నూకరత్న, పిసిని వరహా లక్ష్మీనరసింహ, పిల్లా మంగమ్మ, బల్ల శ్రీనివాసరావు, బొమ్మిడి రమణ, మద్దెల రామలక్ష్మి, ముక్కా శ్రావణి, శరగడం రాజశేఖర్, గంధం శ్రీనివాసరావు పోటీలో ఉన్నట్లు చెప్పారు. మొత్తం 10 స్థానాలకు ఈ నెల 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటిస్తామని వెల్లడించారు.

ఆక్రమణలు నిజమే..

- వైజాగ్ ప్రొఫైల్స్ నిర్మాణాలపై రెవెన్యూ నివేదిక
- గాజువాక తహసీల్దార్ ఆధ్వర్యంలో విచారణ

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం : వైజాగ్ ప్రొఫైల్స్.. గేటెడ్ కమ్యూనిటీ పేరుతో గెడ్డలను ఆక్రమించి సాగించిన నిర్మాణాలు అక్రమమని తేలింది. 'గెడ్డలే అడ్డా' శీర్షికతో 'సాక్షి'లో శనివారం దీనిపై కథనం ప్రచురితమైంది. స్పందించిన గాజువాక తహసీల్దార్ విచారణ చేపట్టగా సర్వే నంబర్ 6, 8ల్లో ఉన్న గెడ్డలను ఆక్రమించి నిర్మాణాలు సాగించినట్టు గుర్తించారు. సర్వే నంబర్ 6లో 80 సెంట్లు, సర్వే నంబర్ 8లో 15 సెంట్ల మేర ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు సాగించినట్టు స్పష్టమైంది. ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కలుపుకుని గేటెడ్ కమ్యూనిటీ తరహాలో అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకున్నట్టు తేలింది. వీరి ఆక్రమణతో గెడ్డ కుంచించుకుపోయింది. మొత్తంగా వైజాగ్ ఫైల్స్ సంస్థ గ్రీన్‌సిటీ పేరుతో సాగించిన అక్రమ నిర్మాణాల వ్యవహారంపై ఆర్డీవోకు తహసీల్దార్ నివేదిక సమర్పించారు. ఈ నివేదికను కలెక్టర్‌కు కూడా అందించినట్లు అధికారులు తెలిపారు. అలాగే గెడ్డ స్థలంలో రోడ్డు నిర్మాణం జరిగిన అంశాన్ని కూడా అధికారులు పరిశీలించారు.. అసలు గెడ్డ స్థలంలో జీవీఎంసీ నిధులతో రోడ్డు నిర్మాణం ఎలా జరిగిందనే కోణంలో విచారణ చేపడుతున్నారు. జీవీఎంసీ నిధులతో ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థ కోసం రోడ్డు నిర్మాణం జరిగిందా? నిజంగా అవసరమనే కోణంలో వేశారా అనే విషయం పూర్తిస్థాయి విచారణలో తేలనుంది.



సాక్షిలో శనివారం ప్రచురితమైన కథనం క్లిప్పింగ్

ఆగస్టులోగా రీ సర్వే పూర్తి చేయాలి

- అదనపు సీసీఎల్ఏ ఇంతియాజ్ అహ్మద్ ఆదేశం

సాక్షి, విశాఖపట్నం : ఆగస్టు నెలాఖరులోగా జిల్లాలో భూ రీ సర్వే పూర్తి చేయాలని అదనపు సీసీఎల్ఏ ఇంతియాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే పురోగతిపై కలెక్టరేట్‌లో అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు అమలు చేయాలని తహసీల్దార్లు, సర్వే సిబ్బందిని ఆదేశించారు. వివిధ కార్యకలాపాల సమయంలో రీసర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక, సాఫ్ట్‌వేర్, ఇతర సమస్యలు గురించి చర్చించారు. ఇటీవల కాలంలో రెవెన్యూ శాఖ ద్వారా అసైన్‌మెంట్ భూములు, సర్వీస్ ఇనాం భూములు గురించి ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడేలా సంస్కరణలు చేపట్టిందన్నారు. త్వరలోనే వీటికి సంబంధించిన ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలిపారు. ఈ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆర్డీవోలు, తహసీల్దార్లకు సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న రీసర్వే ప్రగతిని గ్రామ, మండలాల వారీగా జిల్లాలో నిర్ణయించిన లక్ష్యాల్ని, పూర్తి చేసిన లక్ష్యాల్ని ఇంతియాజ్ అహ్మద్‌కు జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ వివరించారు. ఫేజ్-2 దశలో జిల్లాలో 50 గ్రామాల ఓఆర్ఐ(ఆర్థో రెక్టిఫైడ్ రాడార్ ఇమేజ్) మ్యాప్‌లను సర్వే ఆఫ్ ఇండియా నుంచి సరఫరా అయ్యాయని తెలిపారు. వీఎస్, వీఆర్వో, తహసీల్దార్లు లాగిన్స్, డేటా ఎంట్రీకి సంబంధించిన సమస్యల్ని సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లారు. క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్, ఇతర డేటా క్రాష్ తదితర సమస్యల్ని త్వరలోనే పరిష్కరించనున్నట్లు అహ్మద్ స్పష్టం చేశారు. డీఆర్వోలు, ఆర్డీవోలు భాస్కరరెడ్డి, హుస్సేన్ సాహెబ్, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యారావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఆంధ్రా క్రికెట్ సంఘానికి 70 ఏళ్లు

ప్లాటినం జూబ్లీ లోగో ఆవిష్కరణ

విశాఖ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ సంఘం 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినమ్ జూబ్లీ లోగోను శనివారం వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్‌రెడ్డి.. 1953లో ఏసీఏ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు సంఘ ప్రస్థానాన్ని వివరించారు. ఇప్పటివరకు ఏసీఏ నుంచి 8 మంది అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా వుమెన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన సంఘంగా ఏసీఏ నిలిచిందన్నారు. ప్రస్తుతం వైఎస్సార్ స్టేడియం వేదికగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని.. రాష్ట్రంలో 18 మైదానాల నిర్మాణం, అకాడమీల ఏర్పాటు, సొంతంగా ప్రీమియర్ లీగ్ నిర్వహించడంతో పాటు ఆటగాళ్లను పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. సీఈవో వీరారెడ్డి మాట్లాడుతూ గుంటూరు, వెంకటగిరి సంస్థానాల క్లబ్‌ల కృషితో ఏసీఏ ఏర్పాటైందని గుర్తు చేశారు. వీడీసీఏ కార్యదర్శి పార్థసారధి మాట్లాడుతూ తొలినాళ్లలో ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థలాలను చదును చేసి ఆటగాళ్లను ఎంపిక చేసేవారన్నారు. అప్పట్లో సీనియర్స్, అండర్-25 జట్లను మాత్రమే ఎంపిక చేసి దేశవాళీ క్రికెట్ పోటీలు నిర్వహించేవారన్నారు. అనంతరం లోగోను అతిథులు ఆవిష్కరించగా... ఆంధ్రా తొలి కెప్టెన్ సి.కె.నాయుడు విగ్రహానికి పూలమాలతో అలంకరించారు. తొలుత జాతీయ, ఏసీఏ పతాకాల ఆవిష్కరణతో కార్యక్రమం మొదలైంది. వీడీసీఏ ఉపాధ్యక్షులు, ఫైనాన్స్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



లోగో ఆవిష్కరిస్తున్న ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి, సంఘ ప్రతినిధులు

విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యం

- జిల్లా విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ మల్లికార్జున



మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

ఆరిలోవ: విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారి సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున పాఠశాల హెచ్ఎంలకు సూచించారు. విశాఖ వ్యాలీ స్కూల్లో శనివారం ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా విద్యా శాఖ పనితీరుపై ఆయన సమీక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి బడిలో అడుగుపెట్టిన దగ్గర నుంచి వెళ్లే వరకు చదువుతోపాటు భద్రత చూడాల్సిన బాధ్యత హెచ్ఎంలదేనని తెలిపారు. పిల్లలను ఆటపాటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా వంద శాతం నమోదు పాఠశాలలో జరగాలన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. నాడు–నేడు పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తూ వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గోరుముద్ద పథకం అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా శిథిల భవనాల్లో పిల్లలు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలను అప్రమత్తం చేయాలన్నారు. కౌమార దశ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ విద్య, విద్యేతర అంశాలపై వివరించారు. టీచర్ డైరీ నోట్స్, లెసన్ ప్లానింగ్ కచ్చితంగా ఉండాలన్నారు. సమగ్ర శిక్ష జిల్లా అదనపు కో–ఆర్డినేటర్ శ్రీనివాసరావు, విశాఖపట్నం డిప్యూటీ ఈవో గౌరీ శంకర్, ఇతర విద్యా శాఖఅధికారులు పాల్గొన్నారు.

జంతు నేర నియంత్రణ నోడల్ అధికారిగా ఏసీపీ సునీల్

దొండపర్తి: నగరంలో జంతువులపై నేరాల నియంత్రణ, జంతు సంక్షేమ చట్టాలను అమలు పరిచేందుకు నోడల్ అధికారిగా ఏసీపీ(సీసీఎస్) సునీల్ నియమితులయ్యారు. హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ శనివారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందరు ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ జంతు నేర నియంత్రణ, జంతు సంక్షేమ చట్టాలను సమర్థవంతంగా అమలు చేసే బాధ్యతలను పర్యవేక్షించాలని సీపీ ఆదేశించారు.

నగర శుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులే కీలకం

- వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- పారిశుద్ధ్య కార్మికులకు నియామక పత్రాల అందజేత


వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులు

డాబాగార్డెన్స్: స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా నియమితులైన పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఓ హోటల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 119 మందికి ఉద్యోగ నియామక పత్రాలు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం నగర పరిశుభ్రతకు పాటుపడుతున్నారని కొనియాడారు. మేయర్ మాట్లాడుతూ 482 ఉద్యోగాలకు గాను ప్రస్తుతం 119 మందిని అర్హులుగా ప్రకటించినట్లు తెలిపారు. వీరంతా ఈ నెల 17 నుంచి విధుల్లో చేరుతారని పేర్కొన్నారు. వివిధ కారణాలచే మరణించిన, 60 ఏళ్ల పైబడి విధులు నుంచి తొలగించబడిన కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వీఎంఆర్‌డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరు సతీష్, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

17న ‘ఎకో వైజాగ్’ పోటీల విజేతల ప్రకటన

డాబాగార్డెన్స్: ఎకో వైజాగ్‌లో భాగంగా ఐదు అంశాలపై ఈ నెల 7న నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలను ఈ నెల 17న ప్రకటిస్తామని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు. నగర వ్యాప్తంగా 520 ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ సాయంతో ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో జీరో ప్లాస్టిక్, ఎకో జీరో పొల్యూషన్‌పై చిత్రలేఖన పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులు పాల్గొని.. సందేశాత్మక చిత్రాలు వేశారు. ఏయూ ఫైన్ ఆర్ట్స్ ఆచార్యులు విజేతలను ఎంపిక చేస్తుండగా.. విజేతలు గీసిన చిత్రాలను నగరంలోని ప్రధాన కూడళ్లలో డిజిటల్, క్లాత్ బ్యానర్లపై ప్రదర్శిస్తారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నారు. భావి పౌరులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు కమిషనర్ తెలిపారు.

డీఆర్ఎం అనూప్‌కుమార్ బదిలీ



తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి బదిలీ అయ్యారు. ఆయనకు ఎక్కడ పోస్టింగ్ ఇచ్చిందీ ఇంకా తెలియరాలేదు. ఆయన స్థానంలో డీఆర్ఎంగా సౌరభ్ ప్రసాద్ నియమితులయ్యారు. సౌరభ్ ప్రసాద్ ప్రస్తుతం సెంట్రల్ రైల్వే, నాగ్‌పూర్‌కు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఫొటో మార్ఫింగ్ చేసి యువతిని వేధిస్తున్న వ్యక్తి అరెస్టు


మన్నే మధు

దొండపర్తి: ఇన్‌స్టాగ్రామ్‌లో యువతి ఫొటోను డౌన్‌లోడ్ చేసి పిక్స్ ఆర్ట్ యాప్‌లో న్యూడ్‌గా మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్న యువకుడిని సైబర్ క్రైం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హెచ్‌బీ కాలనీకి చెందిన అవివాహిత యువతికి ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా న్యూడ్ ఫొటో వచ్చింది. పోర్న్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసిన న్యూడ్ ఫొటోతో.. ఆ యువతి ముఖాన్ని పిక్స్ ఆర్ట్ యాప్ సాయంతో మార్ఫింగ్ చేసిన ఆ ఫొటోను ఇంటర్నెట్‌లో పెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. అలాగే తన ఫ్యామిలీ మెంబర్స్ అందరి ఫొటోలు ఇదే మాదిరిగా మార్ఫింగ్ చేస్తానని బెదిరించాడు. దీంతో షాక్‌కు గురైన యువతి సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైం సి.భవానీ ప్రసాద్ సాంకేతికత సహాయంతో ఆ మార్ఫింగ్ ఫొటో పంపించింది తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేటకు చెందిన మన్నే మధుగా గుర్తించారు. దీంతో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ ఆదేశాలతో డీసీపీ–1 విద్యాసాగర్‌నాయుడు సూచనలతో ఒక బృందాన్ని సిద్దిపేటకు పంపించారు. అక్కడ మధును చాకచక్యంగా పట్టుకొని విశాఖకు తీసుకువచ్చి అరెస్టు చేశారు. శనివారం కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counselling, Job Opportunities, Etc. Ph : 93475 62708 [V- 794570]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT / NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 4640]

పారా మెడికల్ కోర్సులు

■ DANS, D-CARDIO, DMIT, DMLT, DMST, DREST, DCLT, DDAILY, DMPHA, DPERFU పారా మెడికల్ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలు, అర్హత: ఇంటర్మీడియట్ ఏ గ్రూపు విద్యార్థులైనా అర్హులు. బొల్లినేని మెడ్‌స్కిల్స్, వైజాగ్. సెల్: 7680945357 [S-5532]

Real Estate

ENGINEERS

■ రికాల్డ్ ఇంజనీర్స్ – గృహనిర్మాణాలు, ఇంటీ రియర్ అభివృద్ధి పనులు, అనుబంధ సివిల ఇంజనీరింగ్ పనులు చేపట్టుటకు ఏర్పడిన ఒక నిర్మాణ సంస్థ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 91546 99909 [R-5986]

FLAT FOR SALE

■ 2BHK 950 Sft (N/F) 1st Flr, F-8, Vani Apprt, U.D.S. 43.4 Sq.yds, 25 Yrs Old Flat @ 46 Lks. at Dondaparthi, Subbalakshmi Nagar, VSP-16. Ph : 89192 49796 [V- 2571]

■ 2BHK 850 Sft E/F East West Road's 2nd Floor 2008 yrs Group House 23 Lakhs, Regd Free, No-GST Near Pendurthi. Jn. Ph : 96424 06518 [V- 797234]

■ Brand New 2 BHK Apt. Flat 1140 Sft @ Boyapalem Very Close to NH-16 & IIAM Visakhapatnam for Sale. Cont : 98485 53615 [V- 3083]

■ Flat for sale, 3BHK Flat 1455 Sft. Marripalem, VUDA Layout. Near by MARRIOTT Hotel. NH-5. Ph : 86888 72575, 89854 18379 [V- 3360]

■ Flats for sale 2 BHK 1050 Sft, 930 sft, 780 sft, Near Sujata Nagar, Near Vepagunta, Laxmipuram area. Ph : 80192 24991, 85005 28563 [V- 10734]

■ అమృతాపురం, సిరిపురం గార్డెన్ లే అవుట్‌లో 3 BHK, 1400 Sft, ఫ్లాట్స్ సుజాతనగర్‌లో 2 BHK, 1100 Sft, ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీ టు ఆక్యుపై. ఫోన్ : 62811 59714, 89855 07567 [V- 6617]

■ READY TO OCCUPY, HARSHA RESIDENCY. 2BHK, 1200SQ.FT. + CAR PARKING, FULLY FURNISHED AT 80 FEET ROAD, VENKATADRI NAGAR, SUJATHA NAGAR, VSP. PH: 8764366909, 9346234992 [HA-94149]

■ 2BHK, 1475 Sft రిసేల్ ఫ్లాట్ అమ్మకానికీ కలదు. ఎండాడ, విశాఖపట్నం కావలసినవారు సంప్రదించండి: 8885252404. [C-785905]

■ హైదరాబాద్ పరిసరప్రాంతాలలో హయత్ నగర్, రామోజి ఫిల్మ్ సిటీ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్లు కొనబడును. నో బ్రోకర్స్. ఫోన్ : 9553973999, 6303049720 [H-1340]

GODOWN TO - LET

■ To - Let Godown for Rent with 2000 Sft Shed Near to Highway Opp : Cricket Stadium, PM Palem. Ph : 98487 98168, 98481 47534 [V- 1976]

FLAT FOR SALE

1900 Sft. 3 BHK, N/F +90 Sft, Car Park, U/S-63 Sqd's in 4th F, DNR Residency, Beside Durga Theatre, Madhurawada with Gen, Lift with Backup, CC Cameras & Fully Furnished, Bank Loan Existing.
Contact : Ch.S.SARMA
98489 44996

FLATS FOR SALE

2 BHK, 1225 Sft & 1110 Sft.
NEW FLATS
VAISAKHI SKYLINE
Yandada, Vizag.
8184815118
8520957200

TDR FOR SALE

with Complete Transfer Process
88975 66991

HOUSE FOR SALE

■ ఇండువిడ్యువల్ ఇల్లు 72 గజములో విశాఖపట్నం, పెందుర్తి సమీపం పులగానివాపాలెంలో అమ్మకమునకు కలదు. ధర : 25 లక్షలు బేరము ఉంటుంది. ఫోన్ : 93810 93808 [V- 776781]

■ పెందుర్తి జుత్తాడలో 130, 150 చ॥గ॥ ఇండువిడ్యువల్ G+1, 2 BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరంలో & 6 లైన్స్‌కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 797236]

■ పెందుర్తి - సరిపల్లి - వాటర్‌వరల్డ్ ఎదురుగా 133, 148, 162 చ॥గ॥ & భాష్యం స్కూల్ దగ్గర 120, 135, చ॥గ॥లో E/N/F సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. ఫోన్ : 99669 90080 [V- 2551]

■ 4BR House for Sale 100Yd 3flr 1 town 2700Sft 35 Lakhs. Call: 9032816540, 9703056065. [WB-14533]

INDUSTRIAL LAND FOR SALE

■ Industrial Land for sale : 1000 Sq.yd at Auto Nagar, Gajuwaka, Visakhapatnam. 500 Mtrs from NH-5. Ph : 86390 11343 [V- 780430]

PLOT FOR SALE

■ వైజాగ్ స్టీల్‌సిటీ టౌన్ ప్రక్కన GVMC దేశపాత్రునిపాలెంలో 100 గజాల స్థలం రూ.8,50,000/– మాత్రం. బ్యాంక్ లోన్ కలదు. ఫోన్ : 88970 42548 [V- 10821]

■ NH-16 పెందుర్తి నుండి ఆనందపురం 6 లైన్స్ హైవే ప్రక్కన శొంఠ్యాంలో 250 చ॥గ॥ బిట్టు అమ్మకంనకు కలదు. సంప్రదించండి : 78937 65837 [V- 797230]

■ VUDA Plots For Sale : Two 167 Sq.Yds Plots Side by Side in Yalamanchili beside National Highway. 9k per Sq.Yard Clear Title. Cont : 99890 87890, 90008 82128 [V- 2023]

■ హైవే ఫేసింగ్ VUDA ప్లాట్లు @ విజయనగరం 5th బెటాలియన్ / కోనాడ / ఆనందపురం & భోగాపురంలలో స్పాట్ రిజిస్ట్రేషన్‌తో, తగ్గింపు ధరలతో కలవు. ఫోన్ : 96661 70208 [V- 2759]

■ భోగాపురం సవరవిల్లి దగ్గర్లో VMRDA / APRERA అప్రూవ్డ్ లేఅవుట్‌లో 100% డవలప్‌మెంట్స్‌తో Plots అమ్మకంనకు కలవు బ్యాంకులోన్ సౌకర్యం. ఫోన్ : P. శ్రీనివాస్ : 99485 30016 [V- 642]

■ Kothavalasa Royal city Phase-1 E/F 180 sq.yds Open Plot for Sale Ready to House Construction, Spot Registration. Contact : 70133 44357 [V- 797231]

■ 300 Sqy.Yds VUDA Approved West Facing Plot @ Teachers layout, Sujatha Nagar (Rs. 60,000/- per Sq.yd, Negotiable). Ph : 79727 18254 [V- 4668]

■ విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో ఎక్కడ Plots కావాలన్నా, VUDA, VMRDA Plots, అపార్ట్‌మెంట్స్ Flats కలవు. 4 లేదా 6 లక్షలకే 120 గజాల శ్రీగంధం లేక ఎర్రచందనం ఫాంలాండ్స్, శ్రీగంధంఫాంలాండ్స్‌కు EMI కలదు. కొనుగోలుకుదరిగిన మార్కెటింగ్ పనిచేయువారు కావలెను. ఫోన్ : 63001 72408 [V- 2009]

PLOT FOR SALE

గాజువాక దరిలో వెంటనే ఇల్లు కట్టుకునేందుకు 150, 180 గజాల Open Plots కలవు. Bank Loan సదుపాయం కూడా కలదు
91601 91101

PLOT FOR SALE

205 Sq.yds East & South Facing Gajuwaka, Vantillu Jn., Behind Gouthame Hospital (40x44)
97002 07788

SITE FOR SALE Akkayyapalem

444 Sq. Yards Site 50x80 Feet Size 40 Feet Road Facing Next to National Highway, Akkayyapalem, Abid Nagar, Nr.Andhra Bank, No Mediators.
Plz Contact :
94404 34156

■ Spot Registration VMRDA RERA Approved Plots Sale @ Kothavalasa, Bhogapuram & Atchutapuram for more Details. Ph : 99492 33989 [V- 794677]

■ గాజువాకకు 20 కి.మీ., దేశపాత్రునిపాలెంకు 6 కి.మీ దూరంలో Sq.yds-2,900/-. ఎల్ఆర్ఎస్ ఫామ్ ల్యాండ్ సైట్స్ కలవు. రూ.3,500/–. ఫోన్ : 91542 33332 [V- 791069]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి 12 లక్షలకే, 1BHK Flat @ అచ్యుతాపురం. ఫోన్ : 88852 87788 [V- 794662]

■ పరవాడ దగ్గర సకల సదుపాయాలతో ఇల్లు కట్టుకొనుటకు రెడీగా ఉన్న అప్రూవ్డ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 90000 73344 [V- 794568]

■ 240 Sq.yds N/F, LRS in BSNL Layout at Raghunathapuram Colony, Kapuluppada. Ph : 77803 68743 [V- 3690]

■ 200 Sq.yd N/F, VUDA Plot, Samapriya Layout Suvarnabhoomi Venture at Bhogapuram. Ph : 77803 68743 [V- 3691]

■ రూ.15 లక్షలకే ఇంటి స్థలము. ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ దగ్గర & అయినాడ (VZM) VMRDA / VUDA లే అవుట్‌లో 128/133/367 గజాల్లో. రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఫోన్ : 73867 21402 [V- 2752]

■ VMRD Approved at L Kota Jn., Main Road Venture Plot W/F, 200 Yards Already few Families are Living. Ph: 9959999134 [H-780925]

■ VMRD Approved Venture W/F, 200Sq. Yards at Jonnada, Just 1 KM From Vizag to VZM High way. Ph: 9959999134 [H-780926]

SITE FOR SALE

■ East Facing 27x40 Sq.yds Site for Sale. GVMC Approved Plan Yellapuvanipalem, Gopalapatnam, VSP. Cont : 92905 75652 [V-10828]

■ లంకెలపాలెం - అనకాపల్లి మధ్య మారేడిపూడి హైవేకి ఆనుకొని కమర్షియల్ స్థలం 336 & 672 గజాలు (N/F) గజం ధర 16,000/- మరియు సబ్బవరం బలిఘట్టంలో శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 4 సెంట్లు రెండు రోడ్లు కార్నర్ 40'రోడ్‌లో అమ్మకం. ఫోన్ : 98851 66445 [V- 797237]

TO - LET

■ Shop or Office Rent For 2 Floors Building with 1200 Sft East Facing, Ground Floor & 1st Floor Madhuranagar. VSP. Ph : 98851 23846, 83329 12823 [V-794665]

■ Clovers Magestic Towers 3 BHK Flat 3000 Sft R.K. Beach Road Kaali Maatha Temple Backside. Cont : 98493 56886 [V-794675]

■ 1000 Sft 1st Floor For Office Road Side at Dwarakanagar 4th Lane, 3 BHK Indp. Duplex Villa (2100 Sft) at Pedha Rushikonda, VUDA Row Villa. Ph : 88977 05405 [V- 3689]

CHANGE OF NAME

I, MALLAMPATI PREMCHAND S/o Mallampati Butchi Rao, residing at D.No. 49-53-8/25, Anjana Towers, B.S.Layout, Seethammadhara, Visakhapatnam Dist., AP-530013. I have changed my name from MALLAMPATI PREMACHAND (Old Name) to MALLAMPATI PREMCHAND (New Name). Hence after all my documents and correspondents will continue with my new name MALLAMPATI PREMCHAND.

TO-LET COMMERCIAL

■ 2250 Sft & 1800Sft Duplex Offices with Marble flooring & Cup boards, Balayya Sastri layout, Behind 4th town P.S, 9963324242, 9848199077 [G-7250]

Services

జ్యోతిష్యాలయం

■ శ్రీ సమ్మక్క సారక్క కోయ గురూజీ, ఎటువంటి సమస్యలకైనా ఫోన్‌లోనే జ్యోతిష్యం చెప్పబడును. ప్రేమ, పెళ్లి, విద్యా, ఉద్యోగం, వ్యాపారం, భార్య భర్తల గొడవలు, లక్ష్మీ నిలకడ, సంతానం, ఆరోగ్యం, స్త్రీ / పు వశీకరణం ఏ సమస్యకైనా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ : 83419 99700 [V- 778141]

ASTROLOGY

■ శ్రీ సాయిదుర్గా జ్యోతిషాలయం : 8సం॥లు స్థిరంగా ఉన్నారు. మీ ఎటువంటి సమస్యలకైనా కొద్ది రోజులలో శాశ్వత పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. ఫోన్ : 77022 01190 [V-780469]

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లొమో కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు – జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7456]

BUSINESS OFFER

■ హైదరాబాద్ లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు బిజినెస్ పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ (పెట్టుబడి దారులు) కావలెను. రమ్య : 8143614379 [HA-13942]

■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును. 9045058168. [T-1191473]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10745]

HEALTH CARE

■ మనోధైర్యాన్ని కల్పించబడును. కుటుంబ సమస్యలు, వ్యసనాలు, ఋణ బాధలు, చెప్పుకోలేని అనారోగ్య సమస్యలకు, అతి ఆలోచనలతో నిద్రపట్టని వారికి స్ఫూర్తి కౌన్సిలింగ్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇస్తూ చక్కని పరిష్కార మార్గాన్ని చూపబడును. సెల్: 7893266255 [S-771033]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90108 92178 [V- 794671]

SHOP FOR SALE

■ Shop for Sale : Machinary & Spares 35 Yr. Old @ Dolphin Hotel Jn. Vizag. Foreign Dealerships In Mining / Granite / Hydravlic& Air Hoses / Blasting / Painting / Petrol Bunks, Owner Retiring intrsted. Mail : edupaniapu@gmail.com [V- 2513]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2012]

■ శ్యామ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90149 03518, 98488 06516 [V-2007]

CHANGE OF NAME

I Khaisar Ali Khan (Old name) S/o Mohammad Habeebullah Khan (Late) Residing at D.No 7-5-76/B Surya Teja Apartment Flat 2d, RK Beach, Panduranga Temple, Pandurangapuram, Visakapatnam 530008, Changed my name from khaisar Ali Khan (old name) to MOHAMMAD KHAISAR ALI KHAN (New name) henceforth i am being called as MOHAMMAD KHAISAR ALI KHAN (New name) S/o, Mohammad habeebullah Khan (late) for all purposes.

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th, to డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రాసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్ : 93938 98904 [V-794579]

■ Wanted Experienced Male Chef cum Gardner to work at Guest House near SR Puram Juththada. Cont : 99511 66745, 96406 69449 [V-1997]

■ లేడి రిసెప్షనిస్ట్, వెయిటర్స్, ప్యాకింగ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. విజయవాడ వారి రాజుగారి రుచులు. ద్వారకానగర్ మొదటి లైన్. ఫోన్ : 81210 36023 [V-10829]

■ NBFC / Banking లో వర్క్ చేయుటకు రికవరీ ఎగ్జిక్యూటివ్స్, కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ (కంప్యూటర్ నాలెడ్జి ఉండాలి) కావలెను. నంప్ర : 89850 39037, 99662 04274 [V- 797235]

■ విశాఖడెయిరీ మిల్క్‌బూత్ షాపు నందు పనిచేయుటకు 25 సం॥లోపు Boys / Girls కావలెను. అర్హత 8th-10th పాస్ / ఫెయిల్, కైలాసగిరి రోడ్, విశాలాక్షీనగర్. ఫోన్ : 85009 32496, 73964 62489 [V- 797238]

■ వంటపని, ఇంటిపని ఒక పెద్దాయన దగ్గర చేయుటకు 45 సం॥లోపు వయస్సు గల ఆడమనిషి కావలెను. గోపాలపట్నం ఏరియా. సంప్రదించండి : 98855 28121 [V- 797239]

■ రిసెప్షనిస్ట్ మరియు వంటమనిషి - (స్త్రీలు మాత్రమే) MVP కాలనీ, సీతమ్మధార, HB కాలనీ, మద్దిలపాలెం పరిసర ప్రాంతాల వారు కావలెను. టైమింగ్స్ : 4pm to 9pm. ఫోన్ : 83175 04311 [V-1129]

■ Wanted Marketing Executives. Part - Time or Full Time. Salary Negotiable. Contact : 93464 10329, 79936 40075 [V- 2013]

■ కొత్తవలస దగ్గర మా తోటలో ఉండి వ్యవసాయ పనులు చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఇల్లు, కరెంట్ ఇచ్చి నెలకు 16,000/–. సంప్ర : 98481 10029 [V- 794646]

■ Wanted Biology Teachers, 7th to 10th with Flueny in English. Gayathri Vidyamandir, Madhavadhara. Ph : 94934 28521, 94901 32005 [V- 794676]

■ Wanted Telecallers & Office Asst. Qlf : Inter & Document Collection Boys. Qlf : 10th. Sal : 8,000/- to 12,000/-. Ph : 90525 00730, 88976 58892 [V- 794581]

■ విశాఖపట్నంలో అనుభవజ్ఞులైన మరియు ఫ్రెషర్స్ కోసం పెస్ట్ కంట్రోల్, టెక్నీషియన్ ఉద్యోగాలు పూర్తి శిక్షణ అందించబడుతుంది. అర్హత : 10th (P/F), జీతం : 12,000/-, బైక్ తప్పనిసరి. ఫోన్ : 86390 16987 [V-794673]

■ Wanted Teachers For Primary and High School Lawsons Bay Colony Visakhapatnam. Ph : 91608 70824, 79933 71913 [V- 794578]

■ Required Technicians for IFB franchaisee MVP Colony, Freshers can apply. Salary 9K+Incentive, 2 Wheeler must. Ph : 97019 98628 / 80081 19307 [V- 797225]

■ Required Duty Doctors with 1 year Exp. for Clinic and lab Technician with min 2 to 3 yrs. Exp. at Grace Medical Generals Lab & Clinic, Anandhapuram. Cont : 99124 11123 [V- 797224]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పని చేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్ కీపింగ్ (Female), బెల్ బాయ్స్ (Male), కావలెను. సంప్రదించండి : 92462 34599 [V- 2552]

■ RBL Credit Cards Agency నందు గాజువాక, అనకాపల్లిలో పని చేయుటకు Recovery Executives కావలెను. జీతం + అలవెన్స్ : 16వేలు. సెల్ : 79816 57599, 89190 11907. [N-785270]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ MS కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్‌వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ ఫిమేల్, Qly: 10th, జీతం: 16,000 -18,000, Ph: 9948969231, 8008860389 [HA-400]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]

■ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, PROలు కావలెను. ఏదైనా డిగ్రీ చదివి, కంప్యూటర్‌లో ప్రావీణ్యంగలవారు అర్హులు. బొల్లినేని మెడ్‌స్కిల్స్, వైజాగ్. సెల్: 7995013422 [S-5531]

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039. [T-774207]

■ Wanted Teachers to Teach Higher Hindi VII to X, Sal: 23000/- to 25000/-. Phone: 9490061252, 8897522548 [G-7418]

FACULTY TEACHERS

■ WANTED TEACHERS 6th to 10th, Hindi, Social, 1st to 5th All Subjects, Salary: 7000-15000, Sabbavaram, Anakapalli. Cont: 9154962988. [C-1216580]

■ English Teachers's Skill Enhancing Workshop Free for MA in English Freshers Send UR Details. Ph : 9248481331 [HA-13948]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL LIC HOUSING FINANCE LTD
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ నెం.0891-2746480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తులు ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన అస్తి/ అస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు : శ్రీమతి బ్యాలా రాణి మురమళ్ల మరియు సహ-ఋణగ్రహీత : శ్రీ సుందర్ గుడివాడ, నివాసం ఎఫ్.ఎఫ్-1, డోర్ నెం.49-54-8/3/4, రాజ్‌గృహ అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, బి.ఎస్.లే-అవుట్, విశాఖపట్నం
లోన్ ఖాతా నెంబు : 711500007826, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, సంప్రదించవలసిన నెం.8008177199
ఆస్తులు చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : విశాఖపట్నం జిల్లా & రూరల్ మండలం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలో గల, మధురవాడ ఎస్.ఆర్.ఓ. & గ్రామము యొక్క సర్వే నెం.204/4 ప్రకారం, రేవళ్లపాలెం ఏరియా నందు పట్టా నెం.368తో ఉన్న మొత్తము 1007 చ॥గ॥లు యొక్క 705.4 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 38.5 చ॥గ॥లు లేదా 32.19 చ॥మీ॥లు ఖాళీ స్థలముతో గల "లక్ష్మీ నివాస్" నందు నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-1, డోర్ నెం.7-108/1/21తో ఉన్న మరియు అసెస్‌మెంట్ నెం. 100018/78634, విద్యుత్ సేవా కనెక్షన్ నెం. 116515R010 000899 మరియు 960 చ॥అ॥లు విస్తీర్ణం (ఉమ్మడి ఏరియాలు & బాల్కనీలుతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో ఉన్న యావత్తు అస్తి. హద్దులు : తూర్పు : శ్రీమతి ఎ.నాగపద్మజ గారి ఖాళీ స్థలము, దక్షిణం : శ్రీ రాములు గారి ఖాళీ స్థలము, పడమర : శ్రీమతి వై.సత్యవతి గారి ఖాళీ స్థలము, ఉత్తరం : 30 అ॥లు వెడల్పు రోడ్డు. నాల్గవ అంతస్తు సంబంధి ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-1 ఆస్తి హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-2, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : HFLESEVWVI07826
IFSC Code : UTIB0CCH274, Property Id : SEVWVI07826
రిజర్వు ధర : రూ.22,10,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,21,000/-, బిడ్ పెంపుదల : రూ.10,000/-

2) ఋణగ్రహీత పేరు : శ్రీ స్వపన్ లాల, ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు, మేఘన రెసిడెన్సీ, పెదగంట్యాడ ఉడా లే-అవుట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.
లోన్ ఖాతా నెంబు : 17067016692, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, సంప్రదించవలసిన నెం.8008177199
ఆస్తులు చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయము యొక్క పెదగంట్యాడ గ్రామములో గల సర్వే నెం.146, 148 నందు చెప్పిన ప్రకారం, పెదగంట్యాడ ఉడా లే-అవుట్ యొక్క ప్లాట్ నెం.ఎమ్.ఐ.జి-168 నందు మొత్తము 350.86 చ॥గ॥లు లేదా 293.36 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలము యొక్క అస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.ఎమ్.ఐ.జి-169, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.ఎమ్.ఐ.జి-172.
పైన చెప్పిన అస్తి హద్దుల యందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని 58 చ॥గ॥లు లేదా 48.49 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలములోని ఇంకనూ పూర్తిగా నిర్మించబడని స్థితిలో ఉన్న "మేఘన రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తు నందు నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.301, విస్తీర్ణం 950 చ॥అ॥లుతో కలిపి) మరియు కార్ పార్కింగ్‌తో స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥లు స్థలము యొక్క అస్తి హద్దులు : తూర్పు : ఖాళీ స్థలం, దక్షిణం : మెట్లు, ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, పడమర : ఖాళీ స్థలం, ఉత్తరం : ఖాళీ స్థలం.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : HFLESEVWVI16692
IFSC Code : UTIB0CCH274, Property Id : SEVWVI16692
రిజర్వు ధర : రూ.15,75,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.1,57,500/-, బిడ్ పెంపుదల : రూ.10,000/-

3) ఋణగ్రహీత పేరు : శ్రీ కత్రవర్తి త్రిమూర్తులు, సహ-ఋణగ్రహీత పేరు : శ్రీ కత్రవర్తి వరలక్ష్మి
లోన్ ఖాతా నెంబు : 711700001346, ఏరియా ఆఫీస్ : గాజువాక, సంప్రదించవలసిన నెం.7204961868
ఆస్తులు చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : విశాఖపట్నం జిల్లా మరియు లంకెలపాలెం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పరవాడ మండలం, దేశపాత్రునిపాలెం యొక్క సర్వే నెం.126/1 ప్రకారం మొత్తం విస్తీర్ణం 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లులోని 1216 చ॥గ॥లు లేదా 1016.734 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల 1/38 వ వంతు 32 చ॥గ॥లు లేదా 26.756 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలంలోని "శ్రీ సాయి గణేష్ టవర్స్" యొక్క రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 855 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) కలిగిన ఫ్లాట్ నెం.ఎస్.ఎఫ్-38. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : రోడ్డు మరియు మంతెన సూర్యకాంతం గారికి చెందిన ఆస్తి, పడమర : ఎమ్. నరసింగ రావు గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : వై. రామారావు గారికి చెందిన ఆస్తి. "శ్రీ సాయి గణేష్ టవర్స్" యొక్క రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-38 యొక్క హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : HFLESEVWGA01346,
IFSC Code : UTIB0CCH274, Property Id : SEVWGA01346
రిజర్వు ధర : రూ.8,00,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.80,000/-, బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	05.08.2023 ఉ॥ 11.00 గం॥ల నుండి 3.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	16.08.2023 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేదీ	17.08.2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 3.00 గం॥ల వరకు (with auto extension)

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / అస్తి (సర్ఫేసి, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు సీల్డ్ కవరు/లు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన అస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రత్యేంచ వీలులేని", ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankeauctions.com నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి., సంప్రదించగలరు. సంప్రదించు వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్ : andhra@c1india.com.
3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://bankeauctions.com. వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు అస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.
4) ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 93922 22077

తేది : 15.07.2023, ప్రదేశం : విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్